## ఏడవ డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు 7వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితగోని రాధ స్వామి కి మద్దతుగా అబ్బాసియా కాలనీ, సాయి నగర్ రోడ్ షోలో పాల్గొని విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, నల్గొండ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, కాల్వల నిర్మాణం వంటి పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నాం అని తెలిపారు. 7వ డివిజన్ అభివృద్ధి కోసం అయితగోని రాధ స్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ విజయమే నల్గొండ అభివృద్ధికి బాట అని మంత్రి స్పష్టం చేశారు.

## గ్రామంలో తాగునీటి ఇబ్బందులు రానివ్వం

### సర్పంచ్ రమాదేవి సంపత్



బోర్వెల్ రిపేరు చేయిస్తున్న సర్పంచ్ రమాదేవి.

**ఎలిగేడు, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ర్యాకల్దేవుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి--సంపత్ తెలిపారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని బోర్వెల్‌లు, చేతిపంపులు పనిచేయకపోవడంతో సమస్యలు తలెత్తాయని, వాటిని గుర్తించి శనివారం మరమ్మత్తులు చేయించామని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగె శివకృష్ణగౌడ్, వార్డు సభ్యులు ఎడ్ల సతీష్, గుడికందుల చంద్రకళ, నరేశ్, ఆసంపల్లి స్వప్నశ్రీనివాస్, అనిత, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్




**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో వాటాను కేటాయించాలని హమాలి కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయంలో గిర్దావర్ బలరాంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ, పౌర సరఫరాల సంస్థల్లో అమలు అవుతున్న రేట్లు, సౌకర్యాలు హమాలీలకు వర్తింపచేయాలని, వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. చేనేత, బీడీ, గీతా కార్మికులకు ఇస్తున్నట్లే హమాలీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎగుమతి--దిగుమతి పనులకు 2026--27 సంవత్సరానికి కొత్త రేటు రూ.40గా పెంచాలని కోరారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు ఎండి జాంగిర్, నాయకులు అర్జున్, సైదులు, నిరంజన్, వెంకటయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి జాతరకు పార్కింగ్ ఏర్పాట్లు





### - అధికారుల పరిశీలన

**అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈ నెల 15వ తేదీన అడవిదేవులపల్లి బౌద్ధమగుళ్ల వద్ద జరగబోయే మహాశివరాత్రి జాతరకు సంబంధించి పార్కింగ్ ఏర్పాట్లను అధికారులు, గ్రామ పెద్దలు పరిశీలించారు. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో జరిగే ఈ జాతరలో ఈసారి అన్నీ కులాల వారు కలిసి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నారు. దూరదూరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్నందున పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య, సబ్ఇన్స్పెక్టర్ శేఖర్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు కలిసి ఆలయం దగ్గర ఉన్న భూములను పరిశీలించి పార్కింగ్ కోసం రెండు స్థలాలను ఎంచుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పది నుంచి ఇరవై మంది వాలంటీర్లను సిబ్బందితోపాటు నియమించాలని ఎస్సై శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రామయ్య, ఉప సర్పంచ్ బిలకంటి రేణుక, నరసింహారావు, కూరాకుల శ్రీనివాస్, కూరాకుల రవీంద్రనాథ్, బండి వెంకటనారాయణ, బండి చిన్న అర్జునయ్య, అయ్యప్ప, సైదయ్య, ఆనంద్, పసుపులేటి చెన్నకేశవరులు, పసుపులేటి హనుమంతరావు, చెవిటి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల ప్రచారంలో గులాబీ జోష్



**గజ్వేల్, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గజ్వేల్ నియోజకవర్గంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనతో కలిసి కాలనీ ప్రజలు తండోపతండాలుగా వేలాదిగా తరలివచ్చి జై కేసీఆర్ -- జై తెలంగాణ నినాదాలతో గులాబీ జెండాలు ఊపుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలు కారు గుర్తుకే మన ఓటు అంటూ నినాదాలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ మొత్తం గులాబీమయం అయింది.

## మిర్యాలగూడలో బిఆర్ఎస్ దూకుడు

### కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని నల్లమోతు సిద్దార్థ పిలుపు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ పిలుపునిచ్చారు. తెలంగాణకు మేలు జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు. "కాంగ్రెస్ ఢిల్లీకి సంచులు మోసే పార్టీ. ఎట్టి పనికైనా, మట్టి పనికైనా మన తెలంగాణ పార్టీ ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 10వ, 11వ, 3వ, 8వ వార్డుల్లో ఆయన పర్యటించారు. గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ వార్డుకి వెళ్లినా ప్రజలు గులాబీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ ఓటర్లు బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గుణపాఠం చెప్పాలని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోనే సాధ్యమైందని, ఆ ఘనత నల్లమోతు భాస్కర్‌రావుకే దక్కుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మిర్యాలగూడ అభివృద్ధి తిరోగమనం పొంది 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. మన ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిన రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను, బిఆర్ఎస్--సిపిఐ(ఎం) మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలని నల్లమోతు సిద్దార్థ విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.

## కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులతో సంఘటన మంత్రి చంద్రశేఖర్ సమావేశం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచార సరళి, పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యూహాలపై బిజెపి తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో ప్రజలతో అనుసంధానం, అభ్యర్థుల సేవా ధోరణి, అభివృద్ధి లక్ష్యాలు, వార్డుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆయన అభ్యర్థులతో చర్చించారు. ప్రజలకు చేరువగా ఉండి, వార్డుల అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఎన్నికల్లో గెలుపు సాధించడమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని మంత్రి సూచించారు. అభ్యర్థులు తమ ప్రచారంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తల్లోజు ఆచారి, పోతుగంటి భరత్, స్థానిక బిజెపి నాయకులు, మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం బిజెపి పార్టీ కృషి చేస్తుందని, ప్రజల మద్దతుతో విజయాన్ని సాధిస్తామని నాయకులు తెలిపారు.

## ఈనెల 12 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

### కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఐ, ఏఐటియుసి నాయకులు...



**ఓర్వకల్లు ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 12వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్,సుధాకర్ అన్నారు. శనివారం ఓర్వకల్ మండల కేంద్రంలోని ఏఐటీయూసీ ఆటో వర్కర్ యూనియన్ నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నూతన లేబర్ కోడ్ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిరాకరిస్తూ 12న జరగబోయే సమ్మెను కార్మికులు కర్షకులు రైతులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, ఏఐవైఎఫ్ నాయకులు వలి, ఆటో యూనియన్ నాయకులు బాబు,రమేష్,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మేఘాలయ బొగ్గు గని పేలుడు..పెరిగిన మృతుల సంఖ్య

**హైదరాబాద్:ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఫిబ్రవరి 5న మేఘాలయలోని ఈస్ట్ జైంతియా హిల్స్ సమీపంలో థాంగ్స్కు ప్రాంతంలోని ఒక అక్రమ 'ర్యాట్ హోల్' బొగ్గు గనిలో హఠాత్తుగా పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 27కు పెరిగింది. సంఘటన స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ బృందాలు మృతదేహాలను వెలికి తీస్తున్నాయి. పేలుడు ధాటికి గని లోపలి భాగం కుప్పకూలిపోవడంతో, లోపల పని చేస్తున్న కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. మృతుల్లో ఎక్కువ మంది అస్సాం, నేపాల్‌కు చెందిన వలస కూలీలే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గాయపడిన మరికొందరు కార్మికులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# కాంగ్రెస్ తోనే మూర్తుజపల్లి అభివృద్ధి సాధ్యం





### -కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ముర్తుజపల్లి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాలే రాజేశ్వరి ఎన్నికల ప్రచార భాగంలో భాగంగా పిసిసి ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, ఐ ఎన్ టీయూసీ సీనియర్ నాయకులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో ఏనాడు అభివృద్ధిని పట్టించుకోలేదని తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రోడ్డు మరమ్మతుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బిజెపి నాయకులు ముర్తుజపల్లికి చేసింది ఏమీ లేదని చెప్పారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన ఐఎన్ టీసీ నాయకులు, కర్నాటి సాయిరెడ్డి అభ్యర్ధన మేరకు గ్రామంలో బస్తీ దావఖాన ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేనిని చెప్పారు. గ్రామంలో పేద ప్రజల కోసం ఐ ఎన్ టి యు సి నాయకులు సాయి రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు తన భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి కాల రాజేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐ ఎన్ టి సి నాయకులు సాయి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. గ్రామంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశంతో తన సొంత భూమిని 200 గజాలువిరాళం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అలాగే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. మహిళ భవనం నిర్మాణం కు రూ.5 లక్షలు, ఊరబావి చుట్టూ అడ్డంగా గోడ కట్టడం, బస్తి దవాఖాన మంజూరు కి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్,గూడూరి శ్రీనివాస్ రెడ్డి, రెండో వార్డు ఇంచార్జి యాట నర్సింమ్మ కిషన్ రెడ్డి,మెండే చంద్ర శేఖర్,నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రామస్వామి,రత్నకుమార్ రెడ్డి, కృష్ణా రెడ్డి, మహిల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం



నర్సాపూర్ లో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటేష్ గౌడ్ వెటర్నరీ వైద్యాధికారిని ఝాన్సీ.

**ఎలిగేడు, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం 2025--26లో భాగంగా ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.గ్రామంలో 45 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 25 పశువులకు చూడి పరీక్షలు, 56 పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరం ద్వారా పశుపోషకులకు తక్షణ ఉపశమనం లభించిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెరల వెంకటేశ్ గౌడ్, పశువైద్యాధికారిణి ఝాన్సీ, వెటర్నరీ అసిస్టెంట్ శంకర్, గోపాలమిత్ర సూపర్వైజర్ రాఘవ, గోపాలమిత్ర పెద్ది సమ్మయ్య, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

## సేవకుడిలా పనిచేస్తా.. ఆదరించండి


- ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డు బిజెపి అభ్యర్థి చుక్క అల్లాజీ గౌడ్



**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తాను ప్రజాసేవకుడిగా పని చేస్తానని, ఈ ఎన్నికల్లో ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపించాలని చుక్క అల్లాజీ గౌడ్ ఓటర్లను కోరుతున్నారు. ప్రచారంలో ఆయన శనివారం 12 వ వార్డులో నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అల్లాజీ కోరారు. 12వ వార్డు అభివృద్ధి చేసేందుకే నిరంతరం పాటు పడతానని చెప్పారు. అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తనను కౌన్సిలర్ గా గెలిపించాలని చుక్క అల్లాజీ గౌడ్ 12వ వార్డు ప్రజలను కోరారు.

## ఓటేసి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి

- ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు బిజెపి అభ్యర్థి కండె సీతారాములమ్మ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఓటేసి ఆశీర్వదించండి. అభివృద్ధికి పట్టం కట్టండి. మీ వెంటే నేనుంటూ మంచి చెడుల్లో తోడుంటా అని 15వ వార్డు బిజెపి అభ్యర్థి కండె సీతారాములమ్మ ప్రచారం నిర్వహిస్తున్నారు. కమలం పువ్వుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శనివారం పలు కాలనీలో ప్రచారం నిర్వహించారు. తనను నమ్మిన ప్రజలకు మోసం చేయనని, ఇచ్చిన హామీలన్నీ తీరుస్తానని చెప్పారు. 15వ వార్డు నుంచి పోటీ చేస్తున్న తనను ఓటు వేసి గెలిపించాలన్నారు. అందరితో ఆప్యాయంగా ఉండే తనను కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో కండె భాస్కర్, సుమన్, గిరి, రాజు, లక్ష్మణ్, టిల్లు యాదవ్, శివ, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారంలో జోరు పెంచిన 13వ వార్డు అభ్యర్థి

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఖేడ్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మిట్టు ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ప్రచారంలో పాల్గొన్న మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నవాబ్ మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు పెట్టుకుని మరోసారి బిఆర్ఎస్‌కే అవకాశం ఇవ్వాలన్నారు.
అభ్యర్థి మిట్టు మాట్లాడుతూ.. 13వ వార్డులో తాగునీరు, డ్రైనేజీ,రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తానని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తాను అన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

## ప్రజాసేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నా

మున్సిపాలిటీ 11వ వార్డు బిజెపి అభ్యర్థి సునీత నాయక్



**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మున్సిపాలిటీ 11వ వార్డు లో ప్రజాసేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నా.. మమ్మల్ని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని 11వ వార్డు బిజెపి అభ్యర్థి సునీత నాయక్ అన్నారు. తమకు అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించి, అభివృద్ధికి బాటలు కావాలని సునీత నాయక్ కోరారు.

## ప్రజలే నా ప్రాణం.. సేవే లక్ష్యం

- ఆమనగల్లు మున్సిపాలిటీ ఐదో వార్డ్ అభ్యర్థి పాపిశెట్టి రామకృష్ణ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ప్రజలే నా ప్రాణం సేవే లక్ష్యమని ఆమనగల్లు ఐదవ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి సంఘ సేవకుడు పాపి శెట్టి రాము అన్నారు. ఆమనగల్లు అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి వచ్చిన తనను గెలిపిస్తే ప్రజాసేవకు పాటుపడతానని చెప్పారు. పలు వార్డుల్లో శనివారం రాము ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు,కార్యకర్తలు, యువకులు,మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసియాలని ఓటర్లను అభ్యర్థించారు. స్ట్రీట్ లైట్లు, తాగునీటి సౌకర్యం, ఇతర వస్తువులు కల్పించి ప్రజల ఇబ్బందులను తీరుస్తానన్నారు. గతంలో అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ ను ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సతీష్, కిరణ్,శేఖర్, శివ, సాయి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తా

- ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అవ్వారి రేవతి



**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అవ్వారి రేవతి అన్నారు. వార్డులోని ఉదయ నగర్ కాలనీ శివాలయం నగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులతో కలిసి హౌ ఆర్ యు రేవతి ర్యాలీ నిర్వహించారు. మహిళలు యువకులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. చెయ్యి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్ లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శివలింగం, శేఖర్, సురేష్,ధోని, గౌస్,శివ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- ఎంపీ మల్లు రవి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రాష్ట్రంలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చి దిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఎంపీ మల్లురవి స్పష్టం చేశారు. శనివారం ఆయన పుర ఎన్నికల నేపథ్యంలో 12వ వార్డు అభ్యర్థి అప్పం శ్రీనుకు మద్దతుగా కర్నాల్ మీటింగ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ ను ప్రజలకు ముందుంచారు. త్వరలోనే ఆమనగల్లు లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తానన్నారు. కావున 12వ వార్డు ఓటర్ లు కాంగ్రెస్ అభ్యర్థి అప్పం శ్రీనును భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పాటుపడాలని కోరారు.

